ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 04.01.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

01. **పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.**
02. రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
03. ఎల్లుండి నుంచి ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులు స్వీకరించాలని హైడ్రా సంస్థ నిర్ణయించింది.
04. బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న ఉద్యాన ఉత్సవానికి మంచి స్పందన లభిస్తోంది.

-------

**POLAVARAM: పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై సమగ్ర అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. 2022లో 27 లక్షల క్యూసెక్ ల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈరోజు ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన నీటిపారుదలశాఖ సమావేశంలో నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (నీటి పారుదల శాఖ) ఆదిత్యనాథ్ దాస్ పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణ పైన పడే ప్రభావంపై ఐఐటీ హైదరాబాద్ టీం తో నెల రోజుల్లో సమగ్ర నివేదిక తయారు చేయించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఐఐటీ హైదరాబాద్ టీంతో సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకునివచ్చి, వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు లేవని తెలియచేశారు. ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ అభ్యంతరాలను తెలపాలని**

**సూచించిన రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డుతో పాటు కేంద్ర జల్ శక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ఆదేశించారు.**

**TELUGU**: మాతృ భాషను ఉపయోగంచడం ద్వారానే పరిరక్షించగలమని, డిజిటల్ విభాగంలో తెలుగుభాషను క్రోడీకరించి భావితరాలకు అందించాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ హైటెక్ సిటి హెచ్ఐసీసీలో జరిగిన ప్రపంచ తెలుగు సమాఖ్య మహాసభల్లో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డిజిటల్ రంగంలో తెలుగుభాష అభివృద్ధి, సంరక్షణకు దోహదం చేయాలని సూచించారు. వికీపీడియాలో తెలుగు వ్యాసాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని, కథలు, వ్యాసాలు ఆడియో రూపంలో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో కేవలం తెలుగును ముద్రించి, దాని గురించి సోషల్ మీడియాలో పెట్టడం వల్ల భాషను పరిరక్షించలేమని, పిల్లలతో రోజు బాల సాహిత్యం చదివించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలుగు కనుమరుగు కాకముందే పరిరక్షించు కోవాలని ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

ROAD ACCIDENTS: రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని, రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత వారోత్సవాల నిర్వహణ పై, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్, పోలీస్ సూపెరింటెండెంట్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝు, ఎస్పీ అఖిల్ మహాజన్, రోడ్లు భవనాల శాఖ, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

PTC

**HYDRAA:** హైదరాబాద్ బుద్ధ భవన్ లో ఉన్న హైడ్రా కేంద్ర కార్యాలయంలో హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఫిర్యాదులు స్వీకరిస్తారు. ప్రజలు తమ

ఫిర్యాదులను నేరుగా ఆ రోజు కమిషనర్ కు సమర్పించవచ్చు హైడ్రా అందుకున్న ఫిర్యాదులను 10 రోజుల్లోపుగా ఎటువంటి చట్టపరమైన వివాదం లేకుండా పరిష్కరిస్తారని తెలుస్తోంది. ముఖ్యంగా చెరువులు, కుంటలు, కాలువలలోకి దురాక్రమణ జరిపిన ఫిర్యాదులపై హైడ్రా తక్షణ చర్య తీసుకుంటుందని తెలుస్తోంది. సంక్రాంతి పండుగ లోపు ప్రభుత్వం హైడ్రా ప్రత్యేక పోలీస్ దళాన్ని కూడా ఏర్పాటు చేయనుంది.

**BREAK →**

**SPICMACAY:** భారతీయ సంగీతం సంస్కృతి గురించి యువజనుల్లో అవగాహన కలిగించే లక్ష్యంతో ఏర్పాటైన స్పిక్ మకే సంస్థ తెలంగాణ సలహా సంఘం సమావేశానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఈరోజు అధ్యక్షత వహించారు. హైదరాబాదులోని రాజ్ భవన్ లో ఈ సమావేశం జరిగింది. యువజనుల్లో భారతీయ సంస్కృతి, శాస్త్రీయ సంగీతం గురించి అవగాహన కలిగించేందుకు చేపట్టే వివిధ కార్యకలాపాలలో అన్ని రకాల మద్దతు సహాయం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. మన దేశాన్ని 20047 నాటికి వికసిత భారతదేశంగా నిలబెట్టేందుకు సంస్కృతి వారసత్వం కూడా కీలక పాత్ర పోషిస్తాయని ఆయన అన్నారు.

**CHARLAPALLY:** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని చర్లపల్లిలో హైదరాబాద్ నాలుగవ ప్రయాణికుల టెర్మినల్ ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం నాడు వర్చువల్ గా ప్రారంభిస్తారు. కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్ రెడ్డి ఈ విషయం ఈరోజు తెలియజేశారు. హైదరాబాద్ తూర్పు వైపున ఉన్న చర్లపల్లి టర్మినల్ను, ఔటర్ రింగ్ రోడ్డుతో అనుసంధానం చేయడం వల్ల సికింద్రాబాద్, కాచిగూడ రైలు టెర్మినల్స్ లో రద్దీ తగ్గుతుందని భావిస్తున్నారని ఆయన చెప్పారు. అదనంగా 15 జతల రైళ్ళను నాలుగు ఎక్స్ట్రా హై లెవెల్ ప్లాట్ ఫామ్ లు కలిగి ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న ఐదు ప్లాట్ ఫారమ్ లను కూడా పూర్తి నిడివి ఉండే రైళ్లను ఆపే విధంగా పెంచారు. మరొక పది మార్గాలు అందుబాటులో ఉండడంతో మొత్తం 19 రైలు మార్గాలు ఈ టర్మినల్ లో అందుబాటులోకి వచ్చాయి.

**B G U S:** హైదరాబాద్ పాత నగరంలో గణేష్ నిమజ్జనోత్సవం ఊరేగింపుకు ఆటంకం కలిగించకుండా ఉండేలాగా పాతబస్తీలో మెట్రో స్తంభాలను మరింత ఎత్తున నిర్మించాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి విశ్వహిందూ పరిషత్ సమితి విహెచ్పి ప్రతినిధులు ఈరోజు హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.వి.ఎస్ రెడ్డిని కలుసుకుని ఈ మేరకు విజ్ఞప్తి చేశారు. గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి డాక్టర్

రావినూతల శశిధర్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సలహాలు సూచనలతో ఒక వినతి పత్రం సమర్పించింది. వీహెచ్పీ ప్రతినిధి బృందం విక్టోరియా మెమోరియల్ మెట్రో స్టేషన్ పేరును అష్టలక్ష్మి టెంపుల్ స్టేషన్ గా మార్చాలని విజ్ఞప్తి చేసింది. సంబంధిత అధికారులపై ఈ వినతి పత్రంలో సలహాలను గురించి చర్చిస్తామని మెట్రో రైల్వే ఎంబీఎస్ రెడ్డి హామీ ఇచ్చారు.

**HOUSES:** జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ లో ఉన్న 150 డివిజన్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం పది లక్షల 71 వేలమంది ఇంతవరకు దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తుల పరిశీలన తనిఖీ కోసం జిహెచ్ఎంసి పరిధిలో 2249 మంది అధికారులను నియమించారు. ఈ అధికారులు దరఖాస్తుదారుల ఇళ్లను సందర్శించి వారి చిరునామా ప్రస్తుత వృత్తి మొదలైన వివరాలను తనిఖీ చేస్తారు. వెరిఫికేషన్ జరిగే రోజు దరఖాస్తుదారులు ఇంట్లో అందుబాటులో ఉండాలని, అవసరమైన పత్రాలన్నీ అందుబాటులో ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

UDYAN UTSAV: బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో నిర్వహిస్తున్న ఉద్యాన ఉత్సవాన్ని సగటున 7వేల మంది ప్రతిరోజు సందర్శిస్తున్నారు. ఉద్యాన ఉత్సవంలో అంకుర పరిశ్రమలు ఉద్యాన ఉత్పత్తులు సేవలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ఉద్యానవనంలో స్టాల్ నిర్వహిస్తున్న సిద్దిపేటకు చెందిన చిన్న కోడూరు రైతు ఉత్పత్తిదారుల సంఘానికి చెందిన నవీన్ ఆకాశవాణి విలేకరులతో మాట్లాడుతూ తమ పంటకి రైతుల కంటే రెట్టింపు ధర లభిస్తోందని చెప్పారు మరొక స్టాల్ నిర్వహిస్తున్న రీ నాట్ సంస్థ ప్రతినిధి జ్ఞాన్ కుమార్ తమ సృజనాత్మకమైన నోట్ బుక్ పేజీలను 100 సార్లు రాసి తుడిపి పునర్వినియోగం చేయవచ్చునని తెలియజేశారు.

SANGAREDDY: సంగారెడ్డి కలెక్టరేట్ లో మహిళా శిశు వికలాంగుల అభివృద్ధి, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 216 జయంతి సందర్భంగా కలెక్టరేట్ లోని లూయిస్ బ్రెయిలీ విగ్రహానికి కలెక్టర్ వల్లూరి క్రాంతి పూలమాల వేసి నివాళులర్పించారు. వైకల్యం అనేది శరీరానికే కానీ మనసుకు కాదని, చదువుపై ఎంతో ఆసక్తితో లూయిస్ బ్రెయిలీ అందులకు ఒక లిపిని కనుగొని ఎంతో సేవ చేసిందన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ పద్మజారాణి, వికలాంగుల అభివృద్ధి, సంక్షేమ శాఖ అధికారి లలితా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

SIRCILLA: ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ  అభివృద్ధి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని,  ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు  ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా  కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో  ప్రభుత్వ విప్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి వేములవాడ ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో  సమావేశం నిర్వహించారు. బండి పోచమ్మ ఆలయం ..పునర్ నిర్మాణ  పనులు, శివార్చన వేదిక నిర్మాణం, గుడి చెరువు, మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి, వేములవాడ- కోరుట్ల, వేములవాడ లో రోడ్డు విస్తరణ పనులు వంటి సుమారు 199.49 కోట్ల రూపాయల విలువ గల పనులపై ప్రభుత్వ విప్ సమీక్షించి, పలు సూచనలు చేశారు.

HEALTH: ప్రజలు ఆరోగ్యంగా ఉన్న సమాజమే, అన్ని రంగాల్లోనూ పురోగతి సాధిస్తుందనీ, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు.  ఆరోగ్యవంతమైన సమాజం కోసం పిల్లలు, పెద్ద వాళ్ళకీ ఆటలు, శారీరక వ్యాయామం అవసరమని మంత్రి అన్నారు. ఈరోజు గచ్చిబౌలి స్టేడియంలో 11వ తెలంగాణ స్టేట్ మాస్టర్స్ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ పోటీలను  మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేషనల్ మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్‌కు(NMAA) ఆధ్వర్యంలో జరిగే క్రీడా పోటీల్లో క్రీడాకారులు తమ ప్రతిభను నిరూపించుకోవాలన్నారు. క్రీడలకు, చదువుకు సమ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

**WEATHER:** తెలంగాణలో అనేక ప్రాంతాల్లో తీవ్రమైన చలి కొనసాగుతోంది రాష్ట్రంలోని 33 జిల్లాల్లోకి 15 జిల్లాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు ఈరోజు 10 డిగ్రీల కంటే తక్కువగా నమోదయ్యాయని తెలంగాణ అభివృద్ధి ప్రణాళిక సంఘం తెలియచేస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత కొనసాగుతోంది. రాబోయే 5 రోజులు కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2°C నుండి 4°C పడిపోతాయని  హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఉదయం వేళల్లో పొగమంచు ఏర్పడటంతో పాటు శీతల గాలులు వీస్తాయని చెప్తూ ఉత్తర తెలంగాణ జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేసింది. కాగా, గడిచిన 24 గంటల్లో సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఆసీఫాబాద్ జిల్లా సిర్పూర్ లో 6.1, ఆదిలాబాద్ జిల్లాలో 6.2 డిగ్రీలు,  ఆసిఫాబాద్ గిన్నెదరిలో 6.2, సంగారెడ్డి న్యాల్‌కల్ లో 6.3 డిగ్రీల కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. వికారాబాద్, మహబూబ్ నగర్, మెదక్, నిర్మల్, రాజన్న సిరిసిల్లా, మేడ్చల్, మల్కాజ్ గిరి, జైశంకర్ భూపాల్పల్లి, ములుగు, జగిత్యాల జిల్లాల్లో కూడా తీవ్రమైన చలి నెలకొంది.

**SPICMACAY :**

Telangana Governor Jishnu Dev Varma chaired the meeting of the Telangana Advisory Board Meeting of Society for the Promotion of Indian Classical Music and Culture Amongst Youth - SPIC MACAY, held at the Raj Bhavan in Hyderabad today. Speaking on the occasion, the governor assured all support and necessary help to SPIC-MACAY to spread its activities to create awareness mainly among youth about the Indian culture. The Governor stressed on the role that culture and heritage play in achieving the country's goals by 2047. SPICMACAY is a movement dedicated to the promotion of Indian classical arts and culture and one of its focuses is on ancient Indian way of teaching. 08 MSL

**TELUGU:**

Union Minister for Coal and Mines Kishan Reddy stressed on the urgent need to preserve Telugu language and called for a movement to begin from home. Speaking as the chief guest at 12th Biennial Congress of the World Telugu Federation held at the Hyderabad International Convention Centre (HICC) today, the Minister highlighted the significance of nurturing Telugu as a mother tongue to preserve its cultural and linguistic heritage. Kishan Reddy termed Telugu one of country’s ancient and melodious languages. He noted that its recognition as a classical language by the Central Government underscores its cultural importance. The minister voiced concern over the diminishing use of Telugu in daily life, with many preferring English even for writing Telugu words. 10 PN

**WEATHER:**

Telangana continues to reel under cold wave conditions, with temperatures dipping sharply across the State. Data from the Telangana Development Planning Society (TGDPS) informed that 15 out of the State’s 33 districts recorded minimum temperatures below 10°C today. The lowest temperature was recorded in Sangareddy at a bone-chilling 6°C in Kohir,

followed closely by Kumaram Bheem Asifabad at 6.1°C in Sirpur (U), Adilabad at 6.2°C and Kamareddy and Rangareddy districts at 6.8°C each. Other districts experiencing severe cold included Vikarabad, Mahabubnagar and Medak, Nirmal, Medak, Rajanna Sircilla and Medchal Malkajgiri, Jayashankar Bhupalpally, Mulugu and Jagtial districts.

09 T & U:27 PN



**B G U S**:

A delegation from the Bhagyanagar Ganesh Utsav Samiti (BGUS) and Vishwa Hindu Parishad (VHP) met with Hyderabad Metro Rail Limited (HMRL) Managing Director N V S Reddy and requested that the metro pillars in the Old City of Hyderabad be constructed at a greater height to ensure that they do not obstruct the mass Ganesh immersion procession. The delegation, comprising BGUS Secretary Dr. Ravinutala Sashidhar today submitted a memorandum detailing their concerns and suggestions. In a separate meeting, a VHP delegation urged the renaming of the Victoria Memorial Metro Station to Ashtalakshmi Temple Station. HMRL MD N V S Reddy assured the delegations that their requests would be considered in consultation with relevant authorities. 09 P N

**POLAVARAM**:

Chief Minister Revanth Reddy today convened a high-level meeting with Irrigation Minister Uttam Kumar Reddy and State Government Advisor for the Irrigation Department, Adityanath Das, to discuss potential impacts of the Polavaram project in Andhra Pradesh and other irrigation issues concerning Telangana. The Chief Minister directed a team from IIT Hyderabad to prepare a detailed report on the impact of the Polavaram project on Telangana, particularly its effect on the historic Bhadrachalam temple, according to an official statement. He emphasised the need for a comprehensive study to understand the threats posed by the project, especially in the context of the 2022 floods, during which 27 lakh cusecs of water submerged the area. A special officer has been appointed to coordinate with the IIT Hyderabad team. The Chief

Minister also discussed Godavari Banakacherla project recently initiated by Andhra Pradesh government. Officials informed the Chief Minister that the project, based on floodwaters, lacks necessary permissions. In response Chief Minister Revanth Reddy instructed officials to convey Telangana's objections to the Andhra Pradesh Chief Secretary. He also directed the Irrigation Department to write letters to the Godavari River Management Board and the Union Ministry of Jal Shakti, if necessary, to safeguard the State's interests. 17 P N

T & U:53



**P M :**

Prime Minister Narendra Modi will virtually inaugurate Hyderabad's fourth passenger terminal at Cherlapalli in Medchal-Malkajgiri district on Monday said Union Minister of Coal and Mines Kishan Reddy. The Cherlapalli Terminal, located on the eastern side of Hyderabad can be connected to the Outer Ring Road (ORR) and is expected to reduce congestion at the other rail terminals of Secunderabad, Hyderabad and Kacheguda, he said. The station will have a capacity to handle additional 15 pairs of trains with four extra high-level platforms. The existing five platforms have also been extended to accommodate full length trains. Another 10 lines are available, taking the total capacity to 19 lines. 09 desk

**EXPLOSION :**

A massive explosion occurred this morning at Premier Explosives Industries in Pedda Kandukur village, Yadagirigutta Mandal in this district leaving one person killed and six others seriously injured. The deceased was identified as M Kanakaiah from Bachannapet village. Another victim, Prakash, who sustained critical injuries, has been shifted to a hospital in Hyderabad for advanced treatment, while the other injured workers are receiving care at a nearby hospital. Upon receiving the alert, police rushed to the scene and initiated rescue operations. The factory management sounded an emergency siren, prompting workers to evacuate in panic. Family members of the victims gathered at the factory, expressing deep

concern over the incident. The cause of the explosion is yet to be determined. A case has been registered and an investigation is underway, police said. 11 PN

**HYDRAA :**

The Hyderabad Disaster Response and Asset Monitoring and Protection Agency (HYDRAA) decided to take complaints directly from the public from day after tomorrow. The HYDRAA commissioner AV Ranganath will be accepting grievances at the headquarters at Buddha Bhavan between 10:30 am and 2:00 pm. The general public can submit their grievances directly to the commissioner on the day. According to local reports, complaints received by HYDRAA will be resolved within 10 days without legal disputes. The agency will especially focus on complaints of encroachment of ponds, lakes and drains. The government will set up a HYDRAA police before Sankranthi in Hyderabad. 09 T&U:82 PN



**MAHOTSAV : ( URDU ONLY)**

Prime Minister Narendra Modi today emphasized the government's vision to empower rural India by transforming villages into vibrant centers of growth and opportunity. The Prime Minister highlighted that since 2014, the government has been continuously serving rural India, with the priority of providing a dignified life to the people of the villages. The Prime Minister said this while addressing the gathering after inaugurating Grameen Bharat Mahotsav which is being held at Bharat Mandapam in New Delhi from 4th to 9th of January. The theme of this Mahotsav is 'Building a Resilient Rural India for a Viksit Bharat 2047' and **motto "गांव बढ़े, तो देश बढ़े". 08 NSD**

**HOUSES :**

A total of 10.71 lakh individuals have applied for Indiramma Houses under the Public Administration scheme across 150 divisions of the Greater Hyderabad Municipal Corporation (GHMC) and the Secunderabad Cantonment. To facilitate accurate verification, 2,249 officers

have been appointed under GHMC's jurisdiction. The officers will visit the applicants' residences to verify the details provided, including their addresses and current occupancy status. Applicants are advised to remain at home on the verification date and ensure they have all necessary documents readily available. 07 T:89&U:97 PN

## HEAD LINES

01.Chief Minister Revanth Reddy directs a team of IIT Hyderabad experts to prepare a detailed report on the impact of Polavaram project in Andhra Pradesh on Telangana.

02.Union Minister for Coal and Mines Kishan Reddy stressed on the urgent need to preserve Telugu language and called for a movement to begin from home.

03.The Hyderabad Disaster Response and Asset Monitoring and Protection Agency (HYDRAA) decided to take complaints directly from the public from day after tomorrow.

04. In a massive explosion at an Explosives Industries in Yadagirigutta Mandal in Yadadri Bhonagiri district one person killed and six others seriously injured.

**O R D E R**

**POLAVARAM → TELUGU → MAHOTSAV ( URDU) → HYDRAA →**

**BREAK → SPICMACAY → B G U S → EXPLOSION → HOUSES →**

**WEATHER → AND OTHER ITEMS ( IF ANY)**



## UDYAN UTSAV:

The Udayn Utsav set up at Rashtrapati Nialayam, Bollarum is attracting over 7 thousand people on an average every day. The products of start-ups and horticulture products and services are among the most attractive at the Udyan Utsav. Naveen of Chinnakodur Farmer Producers Organisation from Siddipet who has a Horticulture stall at Udyan Utsav informed our Correspondent that their Farm Produce is getting almost double the income of farmers. (Soundbyte- Naveen). Another stall operations manager Gyan Kumar of ReNote says their innovative note book pages can be reused over hundred times. (Soundbyte- Gyan Kumar)

07 104 MSL